ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పన్ను ఇతర చట్టాల సవరణ బిల్లు 2026 కు రాజ్యసభ ఆమోదం తెలపడంతో ఈ కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోదముద్ర పడింది.

2. పెట్రోల్ లో ఇథనాల్‌ను 20 శాతానికి మించి పెంచేందుకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి రాజ్యసభలో స్పష్టం చేశారు.

3. అమెరికా తన నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నంత వరకు 'హార్ముజ్ జలసంధి' ని తెరిచే ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ స్పష్టం చేశారు.

4. FIH పురుషుల, మహిళల హాకీ ప్రపంచకప్ 2026 పోటీల ఫార్మాట్‌లో అంతర్జాతీయ హాకీ సమాఖ్య - క్వార్టర్ ఫైనల్ దశను రద్దు చేసి , నూతన పోటీ విధానాన్ని ప్రవేశపెట్టింది.

**FUR REV RS - TAXATION BILL**

'పన్ను ఇతర చట్టాల సవరణ బిల్లు 2026' కు రాజ్యసభ ఆమోదం తెలపడంతో ఈ కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోదముద్ర పడింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బిల్లు, గత జూన్ 5న తెచ్చిన ఆదాయపన్ను సవరణ ఆర్డినెన్స్ స్థానంలో అమల్లోకి రానుంది. బాహ్య ఆర్థిక ప్రభావాలను తగ్గించి, దేశీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే దీని ప్రధాన

ఉద్దేశ్యం. ప్రభుత్వ సెక్యూరిటీలలో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఆర్జించే వడ్డీపై , అలాగే ప్రత్యేక జోన్లలో ముడి వజ్రాల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయానికి ఈ బిల్లు పన్ను మినహాయింపు నిస్తుంది. భారతీయ డేటా సెంటర్లను ఉపయోగించుకునే విదేశీ కంపెనీలకు మినహాయింపు ఇవ్వడం ద్వారా క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లకు ప్రోత్సాహకం లభించి , ఏఐ ఆధారిత డేటా సిటీల అభివృద్ధికి దోహదపడుతుందని ఆర్థిక మంత్రి తెలిపారు. యూపీఐ వినియోగదారులు, చిన్న వ్యాపారులపై ఎలాంటి ఛార్జీలు లేదా పన్నులు విధించడం లేదని ఆమె స్పష్టం చేశారు.

బైట్ ... నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి

చర్చలో పాల్గొన్న బిజెపి ఎంపీ తరుణ్ ఛుగ్ ఈ బిల్లు 'ఆత్మనిర్భర్ భారత్ ' కు దోహదపడుతుందని మద్దతు తెలపగా , డిఎంకే ఎంపీ పి. విల్సన్ , ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ తదితరులు ఇది సామాన్యులు, చిన్న వ్యాపారులపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ప్రత్యేక ప్రస్తావనల తర్వాత సభ రేపటికి వాయిదా పడింది.

**NSD**

**RS- ETHANOL PROGRAMME**

పెట్రోల్‌లో ఇథనాల్‌ను 20 శాతానికి మించి పెంచేందుకు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి రాజ్యసభలో స్పష్టం చేశారు. ఆటోమొబైల్ తయారీదారులు, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమగ్ర శాస్త్రీయ, సాంకేతిక అధ్యయనాలు నిర్వహించిన తర్వాతే దీనిపై భవిష్యత్తులో నిర్ణయం ఉంటుందన్నారు. నీతి ఆయోగ్, ఇతర సాంకేతిక సంస్థల భాగస్వామ్యంతో ఈ ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమాన్ని దశల వారీగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. విస్తృత ల్యాబ్ పరీక్షలు, ఫీల్డ్ ట్రయల్స్‌లో E20 ఇంధనం సురక్షితమైనదని స్పష్టమైందన్నారు. పాత వాహనాల పనితీరుపై ఈ E20 ఇంధనం వల్ల ఎలాంటి తీవ్రమైన ప్రతికూల ప్రభావం కనిపించలేదని మంత్రి వివరించారు.

**NSD**

**JITENDRA SINGH-BIRAC**

భారత బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ రంగాల్లో స్వదేశీ ఉత్పత్తులు, సాంకేతికతలను ప్రోత్సహించడానికి ప్రైవేట్ రంగ భాగస్వామ్యాన్ని పెంచాలని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ సీనియర్ అధికారులతో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... పరిశోధన, అభివృద్ధి దశలో ఉన్న ఆవిష్కరణలు వేగంగా వాణిజ్యీకరణ చెందేలా స్వదేశీ బయోటెక్ సామర్థ్యాలు, పరిశ్రమలు, పెట్టుబడిదారుల మధ్య బలమైన అనుసంధానాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

**NSD**

**INDEPENDENCE DAY-DEFENCE MINISTRY**

ఈ ఏడాది 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను 'యువశక్తి - వికసిత భారత్ @2047' - జాతీయ గేయం 'వందేమాతరం' 150 ఏళ్లు పూర్తైన ఉత్సవ ఇతివృత్తంతో నిర్వహించనున్నారు. ఎర్రకోటపై నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రసంగిస్తారని రక్షణ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్ తెలిపారు. తొలిసారిగా ఎర్రకోట వేదికపై నుంచి వందేమాతరం గేయాన్ని ఆలపించనున్నారు. అంతర్జాతీయ ఒలింపియాడ్ విజేతలు , యువ ఆవిష్కృతలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. భద్రతా దళాల బ్యాండ్‌లు దేశ వ్యాప్తంగా 343 ప్రాంతాల్లో ప్రత్యేక ప్రదర్శనలు ఇస్తాయి. ఆహ్వానితుల సౌకర్యార్థం ఆగస్టు 15న ఢిల్లీ మెట్రో ఉదయం 4 గంటలకే ఉచితంగా అందుబాటులోకి రానుంది. వేడుకల అనంతరం NCC కేడెట్లు ఎర్రకోట వద్ద స్వచ్ఛతా ప్రచారం నిర్వహిస్తారు.

**NSD**

**IRAN-HORMUZ**

అమెరికా తన నౌకాదళ దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నంత వరకు 'హార్ముజ్ జలసంధి' ని తెరిచే ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయ్ స్పష్టం చేశారు. టెహ్రాన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. .. అమెరికా, ఇజ్రాయెల్‌ల సైనిక దురాక్రమణ వల్లే హార్ముజ్ జలసంధి మూతపడిందని అన్నారు. ఈ సముద్ర మార్గాన్ని

తిరిగి తెరవడం అనేది అమెరికా, ఇజ్రాయెల్ అధికారులు ఇరాన్, హార్ముజ్ జలసంధిపై విధించిన షరతుల ఉపసంహరణపైనే ఆధారపడి ఉంటుందని ఉద్ఘాటించారు. నౌకాయాన మార్గంపై ఇరాన్, ఒమాన్ దేశాల మధ్య జరుగుతున్న చర్చలు కేవలం ఆ రెండు దేశాలకు సంబంధించిన ద్వైపాక్షిక విషయమని బఘాయ్ పేర్కొన్నారు.

**NSD**

**EVE. RIJIJU DISCUSSION**

ఇటీవల జరిగిన విద్యార్థుల నిరసనలు , సంబంధిత అంశాలపై పార్లమెంటులో సుదీర్ఘమైన చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ప్రతీ అంశానికి సమాధానం చెప్పేందుకు హోంమంత్రి అమిత్ షా సిద్ధంగా ఉన్నారని హామీ ఇస్తూ, వాస్తవాలను తెలుసుకునే హక్కు దేశ పౌరులకు ఉందని పేర్కొన్నారు. సభలో కార్యకలాపాలకు ఇకపై ఆటంకం కలిగించవద్దని ఆయన ప్రతిపక్షాలను కోరారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం అనంతరం పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడు తూ రిజిజు... విద్యార్థుల నిరసనలపై హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేసేందుకు , ప్రతిపక్షాలు లేవనెత్తిన అన్ని సందేహాలకు సమాధానమిచ్చేందుకు వీలుగా సభను సజావుగా సాగనివ్వాలని కోరారు.

బైట్ ... రిజీజు, కేంద్ర మంత్రి

**NSD**

## EVE PM-CWG INTERACTION

న్యూఢిల్లీలోని తన నివాసంలో కామన్వెల్త్ గేమ్స్ 2026 పతక విజేతలతో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నిన్న ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజేతలు తమ అనుభవాలను ప్రధానితో పంచుకున్నారు. రిబ్బన్లు కత్తిరించడం వల్ల మాత్రమే గౌరవం రాదని, ఒక చిన్న విద్యార్థిలా లేదా ఆశాజనకమైన అథ్లెట్‌లా క్రీడా స్ఫూర్తితో ఆడినప్పుడే అసలైన ప్రతిష్ఠ దక్కుతుందని మోదీ అన్నారు.

బైట్ ... నరేంద్రమోదీ, ప్రధానమంత్రి

**NSD**

## HOCKEY WORLD CUP

FIH పురుషుల, మహిళల హాకీ ప్రపంచకప్ 2026 పోటీల ఫార్మాట్‌లో అంతర్జాతీయ హాకీ సమాఖ్య కీలక మార్పులు చేసింది. ఇందులో భాగంగా క్వార్టర్ ఫైనల్ దశను రద్దు చేసి నూతన పోటీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ టోర్నీని బెల్జియం, నెదర్లాండ్స్ దేశాలు సంయుక్తంగా ఆగస్టు 15 నుండి 30 వరకు నిర్వహి స్తాయి. నూతన విధానం ప్రకారం తొలి దశలో 16 జట్లను 4 పూల్స్‌గా విభజించి లీగ్ మ్యాచ్‌లు నిర్వహిస్తారు.

**NSD**

**SANJIO ::HC EPP 10.08.2026**

**FUR REV RS - TAXATION BILL**

Parliament has passed the Taxation and Other Laws Amendment Bill 2026 today with Rajya Sabha returning it to Lok Sabha after discussion. Lok Sabha has already passed the Bill. Union Finance Minister Nirmala Sitharaman moved the bill.

The Bill seeks to amend the Payment and Settlement Systems Act, 2007, the Income-tax Act, 2025, and the Finance Act, 2026. The bill will replace the Income-tax (Amendment) Ordinance, 2026, which was promulgated on 5th June this year. The Ordinance was promulgated with the objective of mitigating the impact of external economic shocks, ensuring stability in the domestic economy and supporting key sectors affected by the prevailing global conditions by amending certain provisions of the Act. The Bill further exempts foreign institutional investors and the Bank for International Settlements from paying income tax on interest earned on investments in government securities. The exemption will apply to income arising on or after 1st April this year. Previously, under the Income-tax Act, interest income was taxed at 20 per cent, short-term capital gains at 30 per cent and long-term capital gains at 12.5 per cent. The Bill further amends the Income-tax Act to exempt income earned by certain foreign companies from the sale of rough diamonds in a notified special zone.

Replying to the discussion, Union Finance Minister Nirmala Sitharaman said that the objective of the Bill is to strengthen India’s manufacturing ecosystem, attract further investment, generate employment, and promote manufacturing activities. She said the second major reform relates to providing tax exemptions to foreign companies procuring data services from specified data centres in India. Ms Sitharaman noted that the measure will enhance ease of doing business for global cloud service providers, expand India’s data centre ecosystem, and support the development of AI-driven

data cities. She informed that these reforms will significantly benefit Indian companies as existing data centers will expand their operations.

**(Byte - Nirmala Sitharaman)**

The Minister clarified that the Bill does not impose any tax or transaction charge on UPI users. Ms Sitharaman said that the electronic payment modes will continue to receive statutory protection against charges. The Minister said no Merchant Discount Rate, MDR framework has been finalized. She assured that small merchants and consumers will not have to pay MDR charges on UPI.

**(Byte - Nirmala Sitharaman)**

The Finance Minister said this amendment is also aimed at attracting global diamond trading activities. It is also intended to promote a comprehensive ecosystem for financing, buying, and selling of diamonds within the country. Ms Sitharaman said that with the proposed tax exemptions, these global players can establish wholesale trading operations in India, making them more accessible to Indian buyers. She informed that the broader objective is to bring the entire value chain of the diamond trade to India.

Earlier, participating in the discussion, Tarun Chugh of BJP supported the Bill saying it will support the progress of the nation, both locally as well as globally. He said that the Bill will give a significant boost to the nation's economy and further strengthen the vision of Aatmanirbhar Bharat.

P Wilson of DMK expressed concern that certain provisions in the Bill are going to affect the poor, the middle class and the common man.

AAP's Sanjay Singh claimed that the Bill will affect small vendors by levying tax on small transactions. Several other members also participated in the discussion.

**After that, the Rajya Sabha took up Special Mentions with members raising issues of urgent public importance. The Presiding Officer adjourned the House for the day after completing business.**

**<><>DIPENDRA/ANAND/SUPARNA/1815**

**SANJIO:: HC EPP 10.08.2026**

**RS- ETHANOL PROGRAMME**

Minister of State for Petroleum and Natural Gas Suresh Gopi has informed that no decision has been taken by the Government to increase ethanol blending with petrol beyond 20 percent. In a written reply to a question in the Rajya Sabha, Mr Gopi said that any future decision regarding

higher ethanol blends will be taken only after detailed scientific and technical studies and consultations with all relevant stakeholders, including automobile manufacturers and Oil Marketing Companies (OMCs). The Minister said that the Ethanol Blended Petrol (EBP) Programme has been implemented through a phased, scientifically validated and consultative process involving NITI Aayog, automobile manufacturers, OMCs and technical institutions. He said, extensive laboratory studies and field trials covering parameters such as engine durability, emissions and fuel efficiency, have confirmed that E20 is safe for use under prescribed standards. The Minister added that these studies also established that legacy vehicles do not exhibit any significant variation in performance or abnormal wear and tear due to E20. The Minister said, these extensive laboratory studies, field validation and real-world operating experience have not established any widespread adverse impact on vehicle performance due to E20 fuel.

**<><> Anand/ Dipendra/Suparna/ MAIL/ 1725**

**SANJIO EP-I 10.08.2026**

**JITENDRA SINGH-BIRAC**

Science and Technology Minister Dr Jitendra Singh has called for enhancing private sector participation in India's Biotechnology ecosystem to strengthen industry outreach to promote indigenous products and technologies in biotechnology and life sciences. The Minister said this during a meeting with senior officials of the Biotechnology Industry Research Assistance Council (BIRAC) in New Delhi. During the meeting, Dr Singh stressed the need to build stronger linkages between India's indigenous biotechnology capabilities, industry and investors such that innovations can move from research and development to commercialisation at a faster pace. The meeting focused on the implementation of the BIRAC Research, Development and Innovation Fund, integrating Life Sciences Global Capability Centres with the domestic biotech ecosystem, leveraging Corporate Social Responsibility for biotechnology-led initiatives. It also aimed to enhance BIRAC's outreach and international visibility, and create stronger investor linkages for biotechnology startups and enterprises.

**<><><> RISHU/AMAN/1726**

**SANJIO EP-I 10.08.2026**

**EVE PM-CWG INTERACTION**

Prime Minister Narendra Modi met the medalists of the Commonwealth Games 2026 at his residence in New Delhi yesterday. During the interaction, the medal winners shared their experiences from the Games with the Prime

Minister. Mr Modi emphasized that prestige is not gained merely by cutting ribbons, but by playing with the spirit of a young student or an aspiring athlete. He encouraged the athletes to enhance the prestige of 'Khelo India'. Talking to weightlifter Saikhom Mirabai Chanu, the Prime Minister said that her victory serves as a tremendous inspiration for future generations.

**S/B- PM MODI**

Prime Minister noted that such national triumphs transcend individual achievements to become an enduring source of inspiration for future generations. He said that the dedicated efforts and sustained successes of Indian athletes in securing continuous victories for the country inspire young school students far more effectively than routine promotional advice. Mr Modi said that the athletes must continue to maintain the humble spirit of a young learner while expanding the prestige of the Khelo India initiative. He added that true national sports success depends not merely on physical infrastructure, but on building a comprehensive sports culture across the nation. At the conclusion of the interaction, Prime Minister Modi congratulated athletes for bringing glory to the nation and expresses confidence in their future victories

**Byte- Narendra Modi**

**<><>AMAN/PRIYA/1617**

**GAURAV :: JATIN EPP 10.08.2026**

**EVE. RIJIJU DISCUSSION**

Union Parliamentary Affairs Minister Kiren Rijiju today said that the Government is ready for a detailed discussion in Parliament regarding the recent student protests and related issues. Assuring that Home Minister Amit Shah is ready to respond to every point, Mr Rijiju stated that citizens have a right to know the facts. He urged the Opposition to maintain order on the floor and refrain from further obstructing proceedings. Speaking to reporters at the Parliament premises after the Business Advisory Committee (BAC) meeting, Mr Rijiju appealed to the Opposition to allow the House to function so that Home Minister Amit Shah makes a statement about the students' protest and addresses all concerns raised by the opposition members.

**(S/B: Kiren Rijiju)**

The Minister emphasized that the Government has never shied away from parliamentary debates. He highlighted that during the BAC meeting, the government clearly communicated its willingness to hold a comprehensive discussion on the matter.

**<><><>ANKIT/ AKSHIT 1431 HRS**

**SANJIO EP-II 10-08-2026**

**IRAN-HORMUZ**

Iranian Foreign Ministry spokesperson Esmaeil Baqaei said today that the Strait of Hormuz will not reopen until the US continues its naval blockade against Iran. Addressing a weekly press briefing in Tehran, Baqaei said that the Strait of Hormuz was closed due to the US and Israeli military aggression against Iran. He emphasised that the reopening of the waterway relies on the conditions enforced on Iran and the Strait of Hormuz by the US and Israeli authorities. Baqaei mentioned that the talks between Iran and Oman over a shipping route is a bilateral matter which involves two nations. Earlier, Iranian Foreign Minister Seyed Abbas Aragchi stated that there are currently no ongoing negotiations with the United States.

**<><> PARAS/IANS/1651**

**SANJIO EP-II 10-08-2026**

**HOCKEY WORLD CUP**

The FIH Hockey Men’s and Women’s World Cup 2026 will feature a revamped competition structure, with the traditional quarterfinal stage scrapped and the top two teams from each of the two crossover pools advancing directly to the semi-finals. Belgium and the Netherlands jointly host the tournament from August 15 to 30. The new format means teams will have little margin for error from the outset, with results from the opening pool stage potentially carrying over into the next phase. India’s men have been drawn alongside England, Pakistan and Wales in Pool D, while the Indian women will face China, England and South Africa in their Pool D campaign. The tournament will begin with the 16 teams in each competition split across four pools of four. From August 15 to 20, every team will play three matches against the other sides in its pool, with the final standings determining the composition of the next phase. The top two teams from Pools A and D will move into Pool E, while the leading two teams from Pools B and C will form Pool F. The top two finishers from Pool E and Pool F will advance directly to the last four. The women's tournament will conclude in the Netherlands on August 29, with the bronze-medal match followed by the final. The men's World Cup will conclude in Belgium a day later, on August 30, with its bronze-medal match and final.

**<><> PARAS/IANS/1732**